# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 8 జూలై 2024 | పేజీలు 8





# అక్రమ నిర్మాణంపై..!

# కౌన్సిలర్ ఫిర్యాదు

- బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 238, 239 ప్రభుత్వ భూమిలో నాలుగు అంతస్తుల నిర్మాణం..
- దుండిగల్ తహశీల్దార్ మతీన్, మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణకు ఫిర్యాదు..

- దుండిగల్ మండల పరిధిలోని బహుదూర్‌పల్లి సర్వే నెం.238, 239 ప్రభుత్వ స్థలం..
- 1984-85 లో పేదలకు 120 గజాల ఇందిరమ్మ ఇండ్లు, పట్టాల పంపిణీ చేశారు..
- పాత పట్టాల మాటున ఫేక్ పట్టాలను సృష్టించి అక్రమ నిర్మాణం చేపట్టారని ఆరోపణ..
- సర్వే నెం.238లో కొంత ఎక్స్ సర్వీస్‌మెన్‌కు, మరికొంత ఇందిరమ్మ(120 గజాల) పట్టాలు..
- మున్సిపల్ అనుమతులు లేకుండా..! ప్రభుత్వ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణాలు..

ప్రభుత్వ భూమి కబ్జాచేశారంటూ సర్వే నెం.120లో ఈమధ్యనే ఓ ప్రజాప్రతినిధిపై కేసునమోదు చేశారు.. బహుదూర్‌పల్లి సర్వే నెం.128 పేరుతో 131 ప్రభుత్వ భూమిని ఆక్రమించి..! మున్సిపల్ అనుమతులు తీసుకోకుండానే మరో ప్రజాప్రతినిధి నిర్మించిన అక్రమ నిర్మాణంపై అధికారులు పాక్షిక చర్యలతో చాలించారు.. తాజాగా బహుదూర్‌పల్లి సర్వే నెం.238, 239 ప్రభుత్వ భూమిలో..! బహుళ అంతస్తుల నిర్మాణాలపై..!దుండిగల్ తహశీల్దార్, కమిషనర్‌కు మున్సిపల్ కౌన్సిలర్ స్వయంగా ఫిర్యాదు చేశారు.. నాలుగు అంతస్తులు నిర్మించేవరకు సంబంధిత అధికారులు కూడా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.. చేతులు కాలాక ఆకులు పెట్టుకున్న చందంగా చివరికి మొక్కుబడి చర్యలతో వెనుదిరిగి..! అక్రమార్కులకు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 7:

-2లో



దుండిగల్ తహశీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్‌కు కౌన్సిలర్ భరత్ కుమార్ ఫిర్యాదు..

# అతని జీవితం.. పదిమందికి ఆదర్శవంతం..

## అతని బాల్యం సుడి గుండాల సునామీ..

- నాడు అనాథ.. నేడు ఎన్నో వందల మందికి కొండంత అండ..
- ఒంటరితనం, ఆకలి, అవమానాలు..అన్నీ కలిసి అతని జీవితాన్ని నరక కూపంగా మార్చాయి..!
- కానీ అతను లొంగలేదు.కష్టాలకడలిలో పోరాడుతూ, జీవితంలో ఒక మార్గాన్ని వెతుక సాగాడు..
- అతని పోరాటం ఒక పాటలా మారుమోగింది.. అతని జీవితం ఒక పాఠ్యాంశంగా మారింది..
- నవ మాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి,ఆ జన్మకు కారణమైన తండ్రి ఇద్దరూ అనాథగా వదిలేశారు..
- ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ గ్రహీత "మన్యం కుట్టి రాజేష్"..!

-3 లో





డాక్టరేట్ తీసుకుంటున్న మన్యం కుట్టి రాజేష్..



డాక్టరేట్, పలు పురస్కారాలతో మన్యం కుట్టి రాజేష్

# ఆరు ప్రాజెక్టులపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్






హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలోని అసంపూర్తిగా ఉన్న పలు ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కృష్ణా, గోదావరి బేసిన్‌లోని అర్ధాంతరంగా ఆగిపోయిన ఆరు సాగునీటి ప్రాజెక్టులను త్వరగా వినియోగంలోకి తేవాలని నిర్ణయించారు. తక్కువ

-4 లో

# అక్రమ నిర్మాణంపై..! కౌన్సిలర్ ఫిర్యాదు..



బహుదూర్‌పల్లి సర్వే నెం.238, 239 ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ పట్టాల పేరిట నిర్మించిన..! బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని..! దుండిగల్ గండిమైసమ్మ తహశీల్దార్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ భరత్ కుమార్, జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.. అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌ను కోరారు..



తేది:04/07/2024.

గౌరవ మండల రెవెన్యూ అధికారి గండిమైసమ్మ దుండిగల్ గారికి,
మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా – తెలంగాణ రాష్ట్రం.

విషయం: మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా, దుండిగల్ మున్సిపాలిటీలోని, బహదూర్‌పల్లి, ప్రభుత్వ భూమి అక్రమణ మరియు అక్రమ భవన నిర్మాణం, ఫిర్యాదు.

దుండిగల్ మున్సిపాలిటీలోని, బహదూర్‌పల్లి గ్రామం యందు సర్వే నంబర్.238,239 యందు ప్రభుత్వ భూమి ఉన్నది. ఇట్టి సర్వే నెంబరులో జరుగుచున్నటువంటి అక్రమ నిర్మాణాలు పై చర్యలు తీసుకొనుటకు తక్షణమే మీ దృష్టికి తీసుకురావాలని వ్రాస్తున్నాను.

ఈ యొక్క ప్రభుత్వ భూమిలో నిర్మించుచున్నటువంటి నిర్మాణములు మీ యొక్క అనుమతితో నిర్మిస్తున్నార, వారికి ఏమైనా పట్టాలు మంజూరు చేసారా ఒకవేళ పట్టాలు మంజూరు చేసి ఉంటే ఎవరి పేరు పైన మంజూరు చేసారు. ప్రస్తుతం నిర్మిస్తునటువంటి నిర్మాణములు వారే నిర్మిస్తున్నార అనేది విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకొనగలరు.

అదేవిదంగా ఇట్టి ప్రభుత్వ భూమిలో గత ఆరు మాసముల నుండి నిర్మాణములు జరుగుచున్నవి ఇట్టి నిర్మనముల వారు చుపినటువంటి పట్టా మీరు మంజూరు చేసినటువంటి పట్టా ఒకటే ఉన్నదా లేదా అనేది పరిశీలించారా ఒకవేళ లేకపోతే మీరు ఏమైనా విచరణ జరిపినార, ఎలాంటి చర్యలు తీసుకున్నారు ఏమైనా నోటిసులు ఇచ్చారా అనే వివరములు తెలుపగలరు.

ఈ నిర్మాణంపై, మీ తక్షణ జోక్యం చేసుకోని అక్రమ నిర్మాణాన్ని తొలగించి తగిన చర్యలు తీసుకోగలరని నేను అభ్యర్థిస్తున్నాను.


1. నిర్మాణం యొక్క ఫోటోలు మరియు వివరములు మీకు సమర్పిస్తున్నాను.

ఇట్లు
9000926392
N.భరత్ కుమార్
బహదూర్ పల్లి
మేడ్చల్ జిల్లా

కాపీ టు:
1. గౌరవ జిల్లా కలెక్టర్ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా గారికి.

OFFICE OF THE TAHSILDAR
06 JUL 2024

తహశీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదు కాపి..



తేది:04/07/2024.

గౌరవ మున్సిపల్ కమీషనర్, దుండిగల్ మున్సిపాలిటి గారికి,
మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా.

విషయం: మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా, దుండిగల్ మున్సిపాలిటీలోని, బహదూర్‌పల్లి, ప్రభుత్వ భూమి అక్రమణ మరియు అక్రమ భవన నిర్మాణం, ఫిర్యాదు.

దుండిగల్ మున్సిపాలిటీలోని, బహదూర్‌పల్లి గ్రామం యందు సర్వే నంబర్.238,239 యందు ప్రభుత్వ భూమి ఉన్నది. ఇట్టి సర్వే నెంబరులో జరుగుచున్నటువంటి అక్రమ నిర్మాణాలు పై చర్యలు తీసుకొనుటకు తక్షణమే మీ దృష్టికి తీసుకురావాలని వ్రాస్తున్నాను.

ఈ యొక్క ప్రభుత్వ భూమిలో నిర్మించుచున్నటువంటి నిర్మాణములు మీ యొక్క అనుమతితో నిర్మిస్తున్నార. ఇట్టి ప్రభుత్వ భూమిలో గత ఆరు మాసముల నుండి నిర్మాణములు జరుగుచున్నవి ఇట్టి నిర్మనములకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు ఏమైనా నోటిసులు ఇచ్చారా అనే వివరములు తెలుపగలరు.

ఈ నిర్మాణంపై, మీ తక్షణ జోక్యం చేసుకోని అక్రమ నిర్మాణాన్ని తొలగించి తగిన చర్యలు తీసుకోగలరని నేను అభ్యర్థిస్తున్నాను.

1. నిర్మాణం యొక్క ఫోటోలు మరియు వివరములు మీకు సమర్పిస్తున్నాను.

ఇట్లు
9000926392
N.భరత్ కుమార్
బహదూర్ పల్లి
మేడ్చల్ జిల్లా

కాపీ టు:
1. గౌరవ జిల్లా కలెక్టర్ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా గారికి.

DUNDIGAL MUNICIPALITY
DT. 6/7/2024
INWARD
MEDCHA

Scanned by CamScanner

మున్సిపల్ కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదు..

- మొదటి పేజీ తరువాయి

దుండిగల్ మండలం బహదూర్‌పల్లిలో కృష్ణార్జునుల యుద్ధం..! సర్వే నెంబర్.238, 239 ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ భరత్, తహశీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్‌కు ఫిర్యాదు చేశారు.. 120 గజాల ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ పట్టాల పేరిట ఎలాంటి అనుమతులు లేకుండానే నాలుగు అంతస్తుల నిర్మాణం చేపట్టారని మున్సిపల్ కమిషనర్ కమిషనర్ సత్యనారాయణకు కూడ ఫిర్యాదు చేశారు.. సర్వే నెం.238 సర్కారు భూమిలో ఎక్స్ సర్వీస్‌మెన్‌కు కొంత కేటాయించారు.. మరికొంత స్థలాన్ని బహుదూర్‌పల్లిలో ఇండ్లు లేని నిరుపేదలకు 1984–85 లో ఇందిరమ్మ పట్టాలు 120 గజాల చొప్పున పేదలకు సుమారు 25 పట్టాలు పంపిణీ చేశారు.. అయితే కౌన్సిలర్ ఫిర్యాదు చేస్తున్న అనుమతులు లేని బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణానికి..! ప్రభుత్వ ఏ పట్టాను జారీ చేసిందో విచారించి వెంటనే చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ భరత్ ఫిర్యాదులో పేర్కొన్నారు.. స్థానికులు, సమాచారం ప్రకారం 238లో మిగులు భూమి లేదని, 239లో ఉందని తెలిపారు.. సదరు బహుళ అంతస్తుల అక్రమ కట్టడానికి పట్టాలేదని, 239 స్థలం ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టినట్టు స్థానికులు కూడా ఆరోపిస్తున్నారు.. సదరు అక్రమ నిర్మాణం మాజీ సర్పంచికి చెందినదిగా ఆరోపిస్తున్నారు..

## ఆరు ప్రాజెక్టులపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్

- మొదటి పేజీ తరువాయి

ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నీలంవాగు, పింప్రి, పాలెంవాగు, మత్తడివాగు, ఎస్సార్ఎస్పీ స్టేజ్–2, సదర్మాట్ ప్రాజెక్టును 2025 మార్చి నాటికి పూర్తిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది.

అయితే తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేపట్టాలని, 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## కేవ్ పబ్.. గోవా నుంచి డ్రగ్స్ ఇంపోర్ట్.. చాటింగ్ లో సంచలన నిజాలు..

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ రాయదుర్గం కేవ్ పబ్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పబ్ లో సైకడిక్ట్ డ్రగ్స్ పార్టీ జరిగినట్లు గుర్తించారు పోలీసులు. వీకెండ్ మత్తులో తేలడానికి పార్టీ నిర్వహించినట్లు గుర్తించారు. సైకడిక్ట్ పార్టీ లో డీజే గౌరవ్ 80 డెసిబుల్స్ సౌండ్ మించి శబ్దంతో హోరెత్తించారని నిర్ధారించారు.





గోవా నుండి డ్రగ్స్ దిగుమతి చేసి విక్రయించినట్లు తేల్చారు పోలీసులు. పట్టుబడ్డ వారంతా రెండు రోజులుగా డీజే ఆర్టిస్ట్ గౌరవ్ తో కాంటాక్ట్ లో ఉన్నట్లు గుర్తించారు. గౌరవ్ తో కోడ్ లాంగ్వాజీలో డ్రగ్స్ కొరకు కస్టమర్స్ చాటింగ్స్ చేశారని పోలీసులు నిర్ధారించారు. డీజే గౌరవ్ కు హైదరాబాద్ లో ప్రముఖుల కాంటాక్ట్స్ పై విచారణ జరుగుతోంది. ఇప్పటివరకు పార్టీ లో 26 మంది డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. పబ్ ఓనర్స్ ముగ్గురు పై కేసు నమోదు చేశారు రాయదుర్గం పోలీసులు. ఇందులో పెద్దవారు ఎవరైన ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

# అతని జీవితం.. పదిమందికి ఆదర్శవంతం..





రోడ్డు సైడ్ బెగ్గర్‌కు షెల్టర్ ఇవ్వడానికి మాట్లడుతున్న రాజేష్..



GOVERNMENT OF TELANGANA
(Police Department)

Office of the
Inspector of Police
Osmania University PS.

Date: 26.04.2024

To,
The Incharge,
Karunaradham Charitable trust
Kranthi colony, Road No. 2
Chegicharla, Medchal RR dist.

Sir,

Sub:- Request to provide shelter to blind male beggar namely Naveen Kumar aged about 40 yrs – Regarding.

&&&&

With reference to subject cited above, on 12.06.2024 identified one blind male beggar is roaming at Habsiguda area, Hyderabad and he is facing problem for without shelter. On enquiry, he revealed his name as Naveen Kumar aged about 40 yrs and inmates are available.

In this regard, I am herewith request to provide shelter to bling male beggar and for safe custody.

Thanking you,

Yours faithfully,

Station House Officer
Osmania University P.S.
Hyderabad

Inspector of Police
Osmania University Police Station
Hyderabad City

**“చిన్నప్పటి నుంచే కష్టాలు అతనిని వెంటాడాయి. ఓ అనాథగా పెరిగిన అతని బాల్యం సుడిగుండాల సునామీలా ఎన్నో మలుపులు తిరిగింది.. ఒంటరితనం, ఆకలి, అవమానాలు.. అన్నీ కలిసి అతని జీవితాన్ని నరక కూపంగా మార్చాయి..! “కానీ అతను లొంగలేదు.. కష్టాలకడలిలో పోరాడుతూ, జీవితంలో ఒక మార్గాన్ని వెతుకుతూ ముందుకు సాగాడు. అతని పోరాటం ఒక పాటలా మారుమోగింది.. అతని జీవితం ఒక పాఠ్యాంశంగా మారింది.. ఎన్ని కష్టాలు ఎదురై నప్పటికీ..! నిరాశలు చుట్టుముట్టినా దరి చేరనివ్వలేదు.. ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగితే విజయం ఖాయం అని అతని జీవితం నలుగురికి ఆదర్శంగా నిలుస్తుంది..**

**ఫ్యూచర్స్ డెస్క్, పెన్ పవర్ తెలంగాణ, జూలై 7:**

- మొదటి పేజి తరువాయి

అందరూ ఉండి కూడా ఎవరూ లేని అభాగ్యుడిలా అనాధ ఆశ్రమంలో జీవితం గడిపి..! నేడు తన లాగా అనాధలుగా ఉన్నటువంటి వందలాది మందికి బాసటగా నిలిచిన మన నాచారం వాసి మన్యం కుట్టి రాజేష్..! సేవలను గుర్తించిన ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుండి జూన్ 29న గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది.. తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ కాదు..! ఎంతో సేవా తత్పురులను అందించిన తల్లి తెలంగాణ..! నవ మాసాలు మోసి జన్మనిచ్చిన కన్నతల్లి, జన్మకు కారణమైన తండ్రి ఇద్దరూ నా ఏడు సంవత్సరాల వయసులో తమ తమ సుఖాలను చూసుకొని అనాధగా వదిలేసి వెళ్లిపోయిన సమయంలో వారిని ఏమనాలో తెలియదు.. దిక్కుతోచని స్థితి, ఏమి చేయాలి..? ఎవరి దగ్గరికి వెళ్లాలో తెలియని పరిస్థితి..? గోడకు పట్టిన బల్లిలా డొక్కా వెన్నుపోసుకు అంటుకొని, నడి నెత్తిన సూర్యుడు దాటికి పుడమి తల్లి నుంచి మంటలో స్తుంటే.. కాళ్ల పాదాలు జలధారల వలె ఒంటిలో ఉన్న రక్తం ఒకవైపు ప్రవహిస్తున్నా.. కళ్ళు బైర్లు కమ్ముతున్నా.. గుప్పెడంత ముద్ద పెట్టమని యాచించని గుడిసె లేదు.. మనిషి లేడు, అలాంటి తరుణంలో భగవంతుడే మానవ రూపంలో వచ్చినట్టు వచ్చారు.. ఏ సంబంధంలేని ఓ మాతృమూర్తి జాలితో కూకట్‌పల్లిలో ఉన్న లంపశస్ ఆశ్రమంలో చేర్పించింది.. అలా మొదలైన తన బ్రతుకు ఒక తండ్రిగా ఎడ్వర్డ్ విలియం రౌజ్, తల్లిగా శారదా దేవి విలియం రౌజ్, తనను కన్న బిడ్డల ఆదరించారు.. విద్యా బుద్ధులు నేర్పించి, జీవితానికి అర్థం తెలిపిన దైవం ఇచ్చిన నా ఈ తల్లిదండ్రులు.. ఆరోజు తన మనసులో దృఢంగా వేసిన బీజం, నా అనుభవం నేటికీ మరిచిపోలేనిది..

## అతని జీవితం నలుగురికి ఆదర్శప్రాయం..! ఓ పాఠ్యాంశం..!

తనలా జీవితంలో బాధలు పడిన వారికి కొంతమందికైనా తాను సహాయం చేయాలని నిర్ణయించుకున్నాడు, అలా మొదలైన తన సేవ ఈ హైదరాబాద్ మహానగరంలో ఎంతో మంది అన్నార్తులకు అన్నదానం చేస్తూ, దిక్కు ముక్కు లేకుండా చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని, వారికి అంతిమ సంస్కారాలు స్వయంగా చేయడం, వికలాంగులకు మనోధైర్యాన్నిస్తూ, వారు జీవించడానికి బ్రతుకుతెరువు కోసం వీల్ చైర్స్ అందిస్తూ... ధైర్యాన్ని కోల్పోకుండా వారికి నేనున్నాననే భరోసా ఇస్తూ.. మానవ జీవితాన్ని చరితార్థం చేసుకునే విధంగా దారి చూపిస్తూ, తనలా తల్లి తండ్రి లేనటువంటి అనాధనీ ఓ స్త్రీ మూర్తిని వివాహం చేసు కున్నాడు, తల్లి తండ్రి భార్య అన్ని అయినటువంటి సరితతో జీవితం సాగిస్తూ ఇద్దరు పిల్లలకి జన్మనిచ్చారు, వారికి కూడా తమలాంటి జీవితం రాకూడదని విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. అల్పాహార శాలను నడిపిస్తూ.. దానిలో వచ్చేటటువంటి లాభంలో 30% అభాగ్యులకు అనాధలకు ఖర్చు చేస్తున్నారు. గత పది సంవత్సరా లుగా ఎంతో మంది అనాధలను అభాగ్యులను అక్కు న చేర్చుకొని, నిత్యం అన్నదానం వస్త్ర దానం చేస్తున్నారు, హైదరాబాదులో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ, హాస్పిటల్ గాంధీ హాస్పిటల్ లో దిక్కు ముక్కు లేనటువంటి అనాధలకు వైద్యానికి కావలసిన మందులు, తిండిని అందిస్తున్నారు, రోజుకి కనీసం ఓ 200 మందికి అన్నదానం చేస్తున్నారు, రోడ్డుపై ఏ ఆధారం లేనటువంటి వారికి వస్త్రాలు, తిండి వైద్యం, అందిస్తు న్నారు, అటువంటి వారికి అన్నీ తానై తన కుటుంబంలో ఒకరిలా చూసుకుంటున్న సేవలను గుర్తించి సేవా పురస్కార, నిషా ఫౌండేషన్ వారు 2022లో ఉత్తమ ప్రజాసేవకుడిగా అవార్డు అందించారు.

## తన సేలను గుర్తించి పురస్కారాలు..!

అలాగే తన సేవలను గుర్తించి 2021లో జవహర్ లాల్ నెహ్రూ సేవా పురస్కార్, 2022లో వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సమాజ సేవ పురస్కార్ అవార్డును, డెవలప్మెంట్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ తెలంగాణ వారిచే ప్రశంసా పత్రము అందుకున్నారు..

జనవరి 26, 2022 గణతంత్ర దినోత్సవ రోజున, ప్రైడ్ ఇండియా నేషనల్ అవార్డును తన సేవకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు, అభినందనలు, అందుకున్నానని సంతోషం వ్యక్తం చేశారు.. కొన్ని చారిటబుల్ ట్రస్ట్ వారు తన సేవను గుర్తించి, వారి చారిటబుల్ ట్రస్ట్‌లకు దిశా నిర్దేశం చేయమని చేర్చుకున్నారు.. ఈ మహానగరం హైదరాబాదులో అనాధలకు తిండి వస్త్రము, లేకుండా ఉన్నారని తెలిస్తే మనసు ఉండదు, వారు ఎంత దూరంలో ఉన్నా వారికి సేవ చేయడానికి, ఏ సమయ మైనా వెళ్లి అందిస్తున్నారు, ఈ సేవా కార్యక్రమాల్లో తనకు తోడు నీడగా ఉంటూ సహకారాన్ని అందిస్తున్న తన జీవిత భాగస్వామి సరిత.. తన వెన్నంటే ఉండి తల్లి, తండ్రి అయిన ఎడ్వర్డ్ శారదలకు, అభాగ్యులకు సేవలు అందించేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తన జీవితం అనాధ అభాగ్యులకు సేవ చేయడానికే అంకితం అని మహేష్ చెప్పారు.. మహేష్ చేస్తున్న స్వచ్ఛంద సేవ కార్యక్రమాలపై మీ స్పందన కామెంట్ రూపంలో తెలియజేయండి..

# గచ్చిబౌలిలో హీరోయిన్ అనుపమ సందడి



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ గచ్చిబౌలి ఖాజగూడలో హీరోయిన్? అనుపమ పరమేశ్వరన్ సందడి చేశారు. ఓ ప్రైవేట్? కార్యక్రమంలో పాల్గొన్న ఆమె...జీవన శైలిలో వస్తున్న మార్పులకు అణుగుణంగా వస్తువులను కొనుక్కోవాలని సూచించారు. సౌత్? ఇండియా షాపింగ్? మాల్? 34 వ బ్రాంచ్?ను ప్రారంభిన హీరోయిన్?..వైవిధ్యభరిత వస్త శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.మణికొండ, ఖాజాగూడ, నానక్ రాంగూడ వాసులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.తక్కువ ధరలకే అన్ని రకాల వెరైటీ వస్త్రాలపై 66 శాతం వరకు డిస్కౌంట్ వంటి ఆఫర్లను పెట్టామని వినియోగదారులు తప్పక ఈ అవకాశాన్ని వినియోగించుకోవలని కోరారు.. .ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సురేష్, అభినయ్, రాకేష్, కేశవ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీపీ నియంత్రణకు డబ్ల్యూహెచ్ వో సూచనలివే..!

ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ముగ్గురిలో ఒకరు బీపీ బాధితులే..

సాధారణంగా రక్తపోటు లక్షణాలు కనిపించవని హెచ్చరిక

సైలెంట్ కిల్లర్ అని, అంతర్గతంగా తీవ్ర నష్టం కలగజేస్తుందని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**రక్తపోటు.. బ్లడ్ ప్రెషర్ (బీపీ) సైలెంట్ కిల్లర్ అని, బయటకు కనిపించకుండా అంతర్గత అవయవాలను తీవ్రంగా దెబ్బతీసే గుణం దీనికి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ వో) హెచ్చరించింది. ఇటీవలి సర్వేల ప్రకారం ప్రపంచంలోని ప్రతీ ముగ్గురిలో ఒకరు బీపీ బాధితులేనని వెల్లడించింది. బయటకు ఎలాంటి సూచనలు, లక్షణాలు కనిపించకుండా గుండె, మెదడు, కిడ్నీల పనితీరును దెబ్బతీస్తుందని పేర్కొంది. చాలామంది బీపీతో బాధపడుతున్నట్లు తెలియక ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఐదుగురు బాధితులలో ఒక్కరు మాత్రమే రక్తపోటు నియంత్రణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపింది. ఈ నేపథ్యంలో తరచూ బీపీ పరీక్ష చేయించుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డబ్ల్యూహెచ్ వో నిపుణులు సూచించారు. వైద్య పరీక్షల్లో బీపీ ఉందని నిర్ధారణ అయితే కంగారుపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. బీపీని కంట్రోల్ లో ఉంచుకోవడానికి నాలుగు ముఖ్యమైన సూచనలు చెబుతూ వీటిని పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అవేంటంటే.. బీపీ బాధితులు స్మోకింగ్ అలవాటుకు వెంటనే స్వస్తి పలకాలి. అదేవిధంగా, రోజువారీ ఆహారంలో ఉప్పును తగ్గించాలని, రాత్రిపూట కంటినిండా నిద్ర పోవాలని, నిత్యజీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవాలని నిపుణులు సూచించారు.

# ఎమ్మార్పీఎస్ 30వ.. ఆవిర్భావం దినోత్సవం..

## కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి వేడుకలు..



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూలై 7:** ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భావం చెంది 30 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.. ఈ ఆవిర్భవ దినోత్సవం కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి ఘనంగా జెండా వేడుకలు జరుపుకున్నారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ అతి త్వరలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధించబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.. మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజులు జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, జిల్లా మహిళా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి, కలుమూరి కురుమయ్య, టీ.కిషన్, నిరంజన్, గడ్డం కురుమయ్య, జార్జ్, బీసీ.నాయకుడు వెంకటేష్ మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పురుగు ధర తెలిస్తే షాక్ అవ్వాల్సిందే.. ఏకంగా రూ. 75 లక్షలు పలుకుతున్న స్టాగ్ బీటిల్!

ప్రపంచంలోకెల్లా అత్యంత ఖరీదైన కీటకాల్లో ఒకటిగా రికార్డు

స్టాగ్ బీటిల్ కోసం భారీ ధర వెచ్చిస్తున్న ఔత్సాహికులు

ఈ పురుగుతో అదృష్టం కలిసొస్తుందని నమ్మకం

రాత్రికి రాత్రే ధనవంతులను చేస్తుందని కొందరి విశ్వాసం



**హైదరాబాద్ పెన్ పవర్:**'పురుగుకన్నా హీనంగా చూశారు.. పురుగులా తీసిపడేశారు' అంటూ ఇంకెప్పుడూ పురుగులను విలువ లేని వాటిగా జమకట్టకండి సుమా! ఎందుకంటే.. వాటిల్లోనూ బీఎండబ్ల్యూ, ఆడి లాంటి లగ్జరీ కార్లంత ధర పలికే పురుగులు కూడా ఉన్నాయండోయ్! వాటి కోసం రూ. వందలు, వేలు కాదు.. ఏకంగా రూ. లక్షలు వెచ్చించేందుకు కూడా కొందరు ఎగబడుతున్నారు. ఇంతకీ అవేం పురుగులు అంటారా? ప్రపంచంలోకెల్లా అత్యంత ఖరీదైన కీటకాల్లో ఒకటైన స్టాగ్ బీటిల్. ప్రస్తుతం దీని రేటు కళ్లుచెదిరేలా ఏకంగా రూ. 75 లక్షలు పలుకుతోంది!

మన భాషలో చెప్పాలంటే ఇది ఒక రకమైన కుమ్మరి పురుగు లేదా పేడ పురుగే. కాకపోతే వాటిలో ఇవి ఓ ప్రత్యేకమైన రకం. దుప్పులకు తలపై కొమ్ములు ఉన్నట్లుగానే ఈ పురుగులకు కూడా రెండు కొమ్ములు ఉంటాయి. అందుకే వీటికి స్టాగ్ బీటిల్ అనే పేరు వచ్చింది.

ఇంతకీ వాటికి అంత రేటు ఎందుకు పలుకుతోందో తెలుసా? ఇవి అదృష్ట కీటకాలట. అంటే స్టాగ్ బీటిల్ ఇంట్లో కాలుపెట్టగానే ఇంటి ఓనర్ కు లక్ తన్నుకొస్తుందట! రాత్రికి రాత్రే కోటీశ్వరులను చేస్తుందట! అందుకే ఎంత ధర అయినా సరే వెచ్చించేందుకు ఔత్సాహికులు వెనకాడటం లేదు. పైగా ఈ పురుగు అరుదైన జాతికి చెందినది కావడం కూడా వాటి భారీ ధరకు కారణమవుతోంది.

లండన్ లోని నేచురల్ హిస్టరీ మ్యూజియం పేర్కొన్న వివరాల ప్రకారం స్టాగ్ బీటిల్ పురుగులు 2 నుంచి 6 గ్రాముల మధ్య బరువు ఉంటాయి. సగటున మూడేళ్ల నుంచి ఏడేళ్ల వరకు జీవిస్తాయి. మగ పురుగులు 3.5 సెంటీమీటర్ల నుంచి 7.5 సెంటీమీటర్ల పొడవుంటే ఆడ పురుగులు మాత్రం 3 నుంచి 5 సెంటీమీటర్ల పొడవే ఉంటాయి. ఈ పురుగులను ఔషధాల కోసం కూడా ఉపయోగిస్తుంటారు.

స్టాగ్ బీటిల్స్ చలిని తట్టుకోలేవు. అందుకే ఇవి ఉష్ణ మండల ప్రాంతాల్లో నివసిస్తాయి. తోటలు, పార్కుల్లో ఎక్కువగా కనిపిస్తాయి. చచ్చిపోయి కుళ్లిపోయే చెట్లపైనే ఎక్కువగా జీవిస్తాయి. చెట్లలోని తీయని ద్రవాన్ని ఆహారంగా తీసుకుంటాయి. అలాగే కుళ్లిన పండ్లలోని రసాన్ని తాగుతాయి.

# నా భర్త హీరో.. పెళ్లయిన 5 నెలలకే భర్తను కోల్పోయిన అమర జవాను భార్య భావోద్వేగం

**గతేడాది జులై 19న సియాచిన్ లోని ఆర్మీ క్యాంపులో అగ్నిప్రమాదం**

**గుడారాల్లో ఉన్న సైనికులను కాపాడే క్రమంలో అమరుడైన కెప్టెన్ డాక్టర్ అన్షుమన్ సింగ్**

**శాంతిసమయంలో ఇచ్చే దేశ రెండో అత్యున్నత సాహస పురస్కారం కీర్తిచక్రకు ఎంపిక**

**రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా అవార్డును శుక్రవారం అందుకున్న భార్య స్మృతీ సింగ్, తల్లి మంజూసింగ్**

**వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేసిన దూరదర్శన్**





**హైదరాబాద్ పెన్ పవర్:**ఆ ప్రాంగణంలో ఉన్న వారంతా భావోద్వేగానికి లోనవుతున్నారు.. అందరి ముఖాల్లోనూ దు:ఖం పొంగుకొస్తోంది.. ఓవైపు తమ వారిని తలుచుకుని బాధపడుతూనే మరోవైపు గర్వపడుతున్నారు.. ఇదీ రాష్ట్రపతి భవన్ లో శుక్రవారం కేంద్ర, రాష్ట్ర సాయుధ దళాలకు చెందిన సిబ్బందికి సాహస పురస్కారాల ప్రదానంలో కనిపించిన దృశ్యం. ఉగ్రవాదులు, మావోయిస్టులతో వీరోచితంగా పోరాడిన సైనికులు, పోలీసులతోపాటు ఆ క్రమంలో అమరులైన జవాన్లు, పోలీసుల సేవలను గుర్తిస్తూ కేంద్రం గ్యాలంట్రీ అవార్డులతో సత్కరించింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మొత్తం 36 సాహస పురస్కారాలను ప్రదానం చేశారు. దఅవార్డులు అందుకున్న వారిలో స్మృతీసింగ్ ఒకరు. పెళ్లయిన ఐదు నెలలకే దేశ సేవలో ఉన్న భర్త కెప్టెన్ డాక్టర్ అన్షుమన్ సింగ్ ను ఆమె కోల్పోయారు. కశ్మీర్ లోని సియాచిన్ లో సహచర సైనికులను అగ్నిప్రమాదం బారి నుంచి కాపాడే క్రమంలో అసువులుబాసిన అన్షుమన్ సింగ్ కు మరణానంతరం కేంద్రం శాంతిసమయంలో ఇచ్చే దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం కీర్తి చక్రకు ఎంపిక చేసింది. భర్త తరఫున ఆయన సతీమణి స్మృతీసింగ్ తన అత్తగారు మంజూసింగ్ తో కలిసి వచ్చి భావోద్వేగం మధ్య రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ద్రౌపదీ ముర్ము ఆమెను భుజం తట్టి ఓదార్చారు.

అనంతరం సైనికుల విజయగాథల వీడియోలను దూరదర్శన్ (డీడీ నేషనల్) తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. అందులోని ఓ వీడియోలో స్మృతీ సింగ్ తన భర్త విజయగాథను, భర్తతో తన పరిచయం, అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. 'నేను ఎవరూ పట్టించుకోని, గుర్తించలేని మామూలు మరణం పొందను. ఛాతీపై ఇత్తడి అక్షరాలు లిఖించుకొనే మరణిస్తాను' అని తన భర్త చెప్పేవారని చెప్పారు.

'కాలేజీలో తొలిసారి కలిసినప్పుడే మేం ప్రేమలో పడిపోయాం. ఆ తర్వాత నెలకు ఆర్మ్ డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజీలో ఆయనకు సీటు వచ్చింది. అసలు మేం ఇంజనీరింగ్ కాలేజీలో కలుసుకున్నాం. కానీ ఆయన మాత్రం మెడికల్ సీటుకు ఎంపికయ్యారు. ఎంతో తెలివైన వారు. అనంతరం ఎనిమిదేళ్లపాటు ఒకరికొకరం దూరంగా ఉన్నా మా ప్రేమ కొనసాగింది. చివరకు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుని ఒక్కటయ్యాం. కానీ దురదృష్టవశాత్తూ పెళ్లయిన రెండు నెలలకే ఆయనకు కశ్మీర్ లోని సియాచిన్ కు బదిలీ అయింది. 26 పంజాబ్ రెజిమెంట్ లో మెడికల్ ఆఫీసర్ గా పోస్టింగ్ వచ్చింది. గతేడాది జులై 18న ఇరువురం ఫోన్లో సుదీర్ఘంగా మాట్లాడుకున్నాం. వచ్చే 50 ఏళ్లపాటు ఎలా జీవించాలో కలలుకన్నాం. కానీ 19న ఉదయం ఆయన లేరన్న దుర్వార్త వచ్చింది. మొదట నమ్మలేకపోయా. ఇప్పుడు నా చేతిలో కీర్తి చక్ర పురస్కారం ఉన్నందున ఇది నిజమే అనిపిస్తోంది. కానీ నా భర్త హీరో. ఇతర సైనిక కుటుంబాలను కాపాడేందుకు ఆయన ప్రాణాన్ని అర్పించారు' అంటూ స్మృతీసింగ్ భావోద్వేగానికి గురవుతూ చెప్పారు.

గతేడాది జులై 19న తెల్లవారుజామున మందుగుండు సామగ్రి నిల్వ ఉంచిన షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న ఫైబర్ గ్లాస్ గుడారానికి అంటుకోవడంతో అందులో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు కెప్టెన్ డాక్టర్ అన్షుమన్ సింగ్ లోపలకు పరుగుతీశారు. నలుగురైదుగురిని కాపాడారు. కానీ పక్కనున్న ల్యాబ్ గదిలోకి మంటలు వ్యాపించడంతో మరోసారి లోపలకు వెళ్లారు. కానీ ఆ మంటల్లోనే చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు.గతేడాది జులై 22న యూపీలోని భాగల్ పూర్ లో పూర్తి అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు జరిగాయి.

# వీధి గొడవలో కాల్పులు.. బంగ్లా పైనుంచి చూస్తున్న మహిళకు తగిలిన బుల్లెట్

**ఢిల్లీలోని దయాళ్ పూర్ లో ఘటన**

**హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు**

**ఇద్దరి అరెస్టు.. పరారీలో కాల్పులు జరిపిన యువకుడు**

**హైదరాబాద్ పెన్ పవర్:**వీధిలో గొడవ జరుగుతుంటే ఓ మహిళ బంగ్లా పైనుంచి చూసింది.. కింద కొట్లాడుకుంటున్న యువకులలో ఒకడు తుపాకీతో కాల్పులు జరిపాడు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ బుల్లెట్ గురితప్పి బంగ్లాపై ఉన్న మహిళకు తాకింది. నార్త్ ఢిల్లీలోని దయాళ్ పూర్ లో శనివారం చోటుచేసుకుందీ ఘటన. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని బ్రిజ్ పురికి చెందిన హాశీం, బబ్లూల మధ్య జరిగిందీ గొడవ. హాశీం ఇటీవల బబ్లూకు 17 వేలు అప్పు ఇచ్చాడు. తిరిగి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బబ్లూ శనివారం దయాళ్ పూర్ లో హాశీంకు తారసపడ్డాడు. దీంతో తన డబ్బు తిరిగివ్వాలని అక్కడే గట్టిగా నిలదీశాడు. ఇది కాస్తా ఇద్దరి మధ్య గొడవకు దారితీసింది. ఇద్దరూ గొడవపడుతుండగా బబ్లూ అనుచరులు కమ్రూల్, సుహేల్, సమ్రూన్ అక్కడికి చేరుకున్నారు. నలుగురూ కలిసి హాశీంపై దాడికి దిగారు.

వీధిలో అరుపులు వినిపించడంతో ఏం జరుగుతోందని పక్కనే ఉన్న బిల్డింగ్ పైనుంచి ఓ మహిళ (48) తొంగిచూసింది. ఇంతలో కోపం పట్టలేక కమ్రూల్ తన దగ్గరున్న తుపాకీ తీసి హాశీంపై కాల్పులు జరపగా.. బుల్లెట్ మిస్ ఫైర్ అయి నేరుగా మహిళను తాకింది. దీంతో కుప్పకూలిన మహిళను ఆమె కుటుంబ సభ్యులు హుటాహుటిన జీటీబీ ఆసుపత్రికి తరలించారు.

కాల్పులు జరిపిన

తర్వాత కమ్రూల్ మిగతా వారితో కలిసి అక్కడి నుంచి పారిపోయారు. హాశీం ఫోన్ కాల్ తో అక్కడికి చేరుకున్న పోలీసులు.. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. బబ్లూతో పాటు మరో యువకుడిని అరెస్టు చేశామని, కాల్పులు జరిపిన నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు చెప్పారు.



నిందితుల ఇళ్లల్లో సోదా చేయగా.. ఓ నాటు తుపాకీ దొరికిందని వివరించారు. కాల్పుల్లో గాయపడిన మహిళ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు.

# బోనమెత్తిన గోల్కొండ.. డీజేలకు అనుమతి నిల్

**హైదరాబాద్‌లో బోనాలకు నాంది**

**ఉదయం 5.30 గంటల నుంచే పోటెత్తిన భక్తులు**

**పచ్చి కుండలతో వచ్చి బోనం సమర్పించిన కులవృత్తుల సంఘం నాయకుడు**

**600 మంది పోలీసులతో భారీ బందోబస్తు**

**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు**



హైదరాబాద్ పెన్ పవర్:గోల్కొండ బోనాలతో హైదరాబాద్‌లో బోనాల పండుగకు నాందిపడింది. గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారి బోనాలు ప్రారంభమయ్యాయి. నేడు సమర్పించే తొలి బోనానికి దాదాపు లక్షమంది వరకు భక్తులు వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. గోల్కొండ కోటలో వైద్య సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచారు. తెల్లవారుజామున 5.30 గంటలకు రెండు పచ్చికుండలతో వచ్చిన కులవృత్తుల నాయకుడు శంకర్ అమ్మవారికి బోనం సమర్పించారు. గోల్కొండలోని ఫతేదర్వాజాలో ఉన్న పూజారి సర్వేశ్‌కుమార్ ఇంట్లో నుంచి జగదాంబికా అమ్మవారి ఉత్సవమూర్తులను మధ్యాహ్నం ఊరేగింపుగా తీసుకెళ్తారు. గోల్కొండ ఆలయ అమ్మవారి కులవృత్తుల సంఘం నాయకుడు బొమ్మల సాయిబాబాచారి నివాసం నుంచి మహంకాళి అమ్మవారి ఉత్సవమూర్తులను వైభవంగా ఊరేగిస్తారు. వందమంది పోతురాజులతో ఐరావతంపై ఊరేగించుకుంటూ తీసుకెళ్తారు. అలాగే, సాయిబాబాచారి నివాసం వద్ద 1000 మందికి అన్నదానం నిర్వహించనున్నారు. బోనాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రానుండడంతో 600 మందితో పోలీసులు పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. వేడుకల్లో డీజేకు అనుమతి లేదని, కావాలంటే సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసుకోవచ్చని పోలీసులు తెలిపారు. అలాగే, 150 సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. లంగర్‌హౌస్ చౌరస్తాలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌తోపాటు అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

# పూరి ఆలయంలో కొయ్యతో చేసిన విగ్రహాలే ఎందుకుంటాయి?

**పూరిలో జగన్నాథస్వామి రథయాత్ర**

**బలరామ సుభద్రలతో కొలువైన జగన్నాథుడు**

**ఇంద్రద్యుమ్న మహారాజు భార్యనే గుండికాదేవి**

**ఆమె పేరుతో జరిగేదే 'గుండీచయాత్ర'**




హైదరాబాద్ పెన్ పవర్:పూరి అనగానే 'ఆషాఢ విదియ' రోజున అక్కడ జరిగే రథోత్సవమే కళ్లముందు కదలాడుతుంది. ప్రపంచంలో మరెక్కడా ఈ స్థాయిలో జరిగే రథోత్సవం లేదు. అత్యంత నియమనిష్ఠలు పాటిస్తూ ఏ ఏడాదికి ఆ ఏడాది కొత్త రథాలను తయారు చేయడం ఇక్కడ మాత్రమే కనిపించే విశేషం. ఇక ఇక్కడి గర్భాలయంలో కొయ్యతో చేసిన మూల మూర్తులను .. అందునా అసంపూర్ణ విగ్రహాలను పూజించడం మరో విశేషం. ఇంద్రద్యుమ్న మహారాజు కాలంలో ఆకాశవాణి పలికినట్టుగానే ఇక్కడ పూజలు .. ఉత్సవాలు జరుగుతూ ఉంటాయి. జగన్నాథుడు .. బలభద్రుడు .. సుభద్ర మూర్తులు కొయ్యతో మాత్రమే చేయడం వెనుక ఒక కథనం వినిపిస్తూ ఉంటుంది. ఆకాశవాణి పలికినట్టుగా కొయ్యతో మూర్తులను చేయించడానికి ఇంద్రద్యుమ్న మహారాజు సన్నాహాలు చేస్తాడు. అయితే ఆయన పిలిపిస్తే వచ్చిన శిల్పులు ఎవరూ ఆ కొయ్యదుంగపై 'ఉలి' పెట్టలేకపోతారు. అదే సమయంలో తనకి అవకాశం ఇవ్వమని అంటూ ఒక వృద్ధుడు అక్కడికి వస్తాడు. అందుకు ఆ రాజు తన అంగీకారాన్ని తెలియజేస్తాడు. అయితే తాను ఆ కొయ్యదుంగను విగ్రహాలుగా మార్చడానికి 21 రోజులు పడుతుందని ఆ శిల్పి చెబుతాడు. ఒక గదిలో తాను ఈ పనిని రహస్యంగా చేస్తాననీ, ఆ సమయంలో తనకి ఎవరూ ఎలాంటి అంతరాయాన్ని కలిగించకూడదనే షరతు పెడతాడు. గడువులోగా విగ్రహాలను ఎవరు చూసినా, అవి అలాగే అసంపూర్ణంగా మిగిలిపోతాయని అంటాడు. అందుకు అంగీకరించిన రాజు, తగిన ఏర్పాట్లు చేయిస్తాడు. ఆ శిల్పి ఒక గదిలోకి వెళ్లి తన పని మొదలుపెడతాడు.

15 రోజుల తరువాత రాణి గుండికాదేవి ఆ గది వైపు వస్తుంది. లోపలికి వెళ్లిన శిల్పి ఎలాంటి ఆహారం తీసుకోవడం లేదు .. మంచినీళ్లు కూడా అడగడం లేదు. పైగా లోపల నుంచి ఎలాంటి శబ్దాలు రావడం లేదు . ఏమైందో ఏమిటోనని కంగారు పడుతూ, రాజుగారి దగ్గర ఆందోళన వ్యక్తం చేస్తుంది. దాంతో రాజుగారు హడావిడిగా తలుపులు తెరిపిస్తాడు. ఆ శిల్పి మాయమైపోగా .. అతను అప్పటివరకూ మలచిన విగ్రహాలు అసంపూర్ణంగా కనిపిస్తాయి. అప్పుడు ఆ శిల్పి పెట్టిన షరతు గుర్తొచ్చి రాజదంపతులు బాధపడతారు. ఆకాశవాణి చెప్పిన మేరకూ అదే సంప్రదాన్ని ఆచరిస్తూ అసంపూర్ణ విగ్రహాలకే పూజలు నిర్వహిస్తూ ఉంటారు. ప్రతి 12 ఏళ్లకి ఒకసారి మూలమూర్తులను మారుస్తూ ఉంటారు. ఇంద్రద్యుమ్న మహారాజు భార్య గుండికాదేవి పేరుతో జరిగేదే 'గుండీచయాత్ర'.

# రాజ్ తరుణ్ లేకుండా నేను బతకలేను .. మాకు గతంలోనే పెళ్లైంది: లావణ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజ్ తరుణ్ వర్సెస్ లావణ్య.... లావణ్య వర్సెస్ మాల్వీ మల్హోత్ర మధ్య ఎన్నో ట్విస్టులు వెలుగుచూస్తున్నాయి. . రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి హీరోయిన్ మాల్వీ మల్హోత్ర మోజులో పడి తనను వదిలేసి వెళ్లిపోయాడని లావణ్య నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.టాలీవుడ్‌లో ప్రస్తుతం రాజ్ తరుణ్ వర్సెస్ లావణ్య వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే.. ఈ విషయంపై రాజ్ తరుణ్ వచ్చి మీడియా వేదికగా తన తప్పేమి లేదంటూ ప్రకటించాడు. లావణ్య, మస్తాన్ సాయి ఇలా కలిసి చేస్తున్నారు. మస్తాన్ సాయికి లావణ్యకు రిలేషన్ ఉంది. డబ్బుల కోసమే వారు ఇలా చేస్తున్నారు అంటూ రాజ్ తరుణ్ వెల్లడించాడు అయితే ఈ వ్యాఖ్యలపై లావణ్య సంచలన వ్యాఖ్యలు చేసింది.



రాజ్ తరుణ్ కావాలని మాపై ఆరోపణలు చేస్తున్నాడు. నాకు రాజ్ తరుణ్‌కు పెళ్లి అయ్యింది. మేము పెళ్లి చేసుకున్న ఫొటోలు నా ఫోన్‌లో ఉండేవి వాటిని రాజ్ తరుణ్ డిలీట్ చేశాడు. రాజ్ తరుణ్ లైఫ్‌లోకి తాను హీరో అయ్యాకా రాలేదని లావణ్య తెలిపింది. మస్తాన్ సాయికి నాకు ఎలాంటి సంబంధం లేదు. మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ మాత్రమే. నన్ను వదిలించుకోవాలని ఎప్పటినుంచో ప్లాన్ చేస్తున్నాడు. అందుకు డ్రగ్స్, మస్తాన్ సాయి అంటూ కథలు చెబుతున్నాడు. అతడు ఉయ్యాలా జంపాలా సినిమా తీసే టైంలోనే పక్క పక్క ఇళ్లల్లో ఉండేవాళ్లం. మా పెళ్లి విషయం సమయం వచ్చినప్పుడు నేనే బహిరంగంగా ప్రకటిస్తానని తెలిపాడు అందుకే అతడిని నమ్మాను. రాజ్ తరుణ్ లేకుండా నేను బతకలేను. నేను ముసలిదాన్ని అయిన కూడా అతనే నా మనసులో ఉంటాడు.

రాజ్ తరుణ్ ...మాల్వీ మల్హోత్ర మోజులో పడింది వాస్తమని లావణ్య తెలిపింది. . బ్యాంకు లావాదేవీలు చెక్ చేయండి.. కాల్ లిస్ట్ చూడండి. హోటల్‌లో ఉన్న లిస్ట్ కూడా తనదగ్గరయ ఉందని లావణ్య తెలిపింది నాకు సహాయం చేసేవారు ఎవరు లేక... పోలీస్ స్టేషన్‌కు వెళితే నన్ను బ్లాక్‌మెయిల్ చేస్తున్నావని రాజ్ తరుణ్ అంటున్నాడు. మాల్వీ మల్హోత్ర ఫాదర్ హిమచల్ ప్రదేశ్ సీఎం ఫ్రెండ్. నువ్వు కేసు పెడితే వాళ్లు కేసు పెట్టారు. నువ్వు గొడవ చేస్తే వాళ్లు చేయరు అనుకుంటున్నావా.. వాళ్లు తలచుకుంటూ నెక్స్ట్ సెకండ్‌లో నువ్వు జైలుకి వెళతావు బయటికి కూడా రావు అంటూ లావణ్య చెప్పుకొచ్చింది.

# బిగ్‌అలర్ట్: IMD హెచ్చరిక..తెలంగాణలో 5రోజుల పాటు ఉరుములు..మెరుపులు.. ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో రుతుపవనాలు తీవ్రతరం కావడంతో హైదరాబాద్‌లో ఇంకా ఐదు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జులై 8, 9 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కూడా నగరానికి ఎల్లో అలర్ట్ ప్రకటించింది. %×వీణ% సూచన ప్రకారం, నగరంలోని అన్ని మండలాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది, దానితో పాటు మెరుపులు , ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. రానున్న మూడు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రత 29 నుంచి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉంది.



తెలంగాణలో ఐదురోజులు ( జులై 7 నుంచి) భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురస్తాయని తెలిపింది. భారీ వర్షాలు కురిసే జిల్లాల్లో వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో వానలుపడే సూచనలున్నాయని పేర్కొంది.

సోమవారం (జులై 8) ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులు కూడా వీస్తాయని చెప్పింది.మంగళవారం ( జులై 9) ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గడిచిన 24గంటల్లో ( శనివారం) ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, సంగారెడ్డి, హైదరాబాద్ పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షపాతం నమోదైందని అధికారులు వెల్లడించారు.

# రూ.2,500 చెల్లించి వ్యక్తుల డేటా కొన్నారు..వేల కోట్లు కాజేశారు

**హైదరాబాద్ పెన్ పవర్:**కేవలం రూ.2వేల 500 ఖర్చు..ఆన్?లైన్ లో కొనుగోలు చేసిన ఫోన్ డేటా..నకిలీ కాల్ సెంటర్..నకిలీ ఎల్?ఐసీ పాలసీలు,లోన్లు ఇప్పిస్తామని భారీ మోసం.. వేల కోట్లు దండుకున్నారు. ఢిల్లీ సమీపంలో నోయిడాలో వెలుగు చూసిన భారీ స్కాంలో తొమ్మిది మంది మహిళలతో సహా 11 మందిని అరెస్ట్ చేశారు ఢిల్లీ పోలీసులు. వివరాల్లోకి వెళితే.. నోయిడాలోని సెక్టర్ 51 మార్కెట్ లోని ఓ భవనంలో ఏడాది కాలం కాల్ సెంటర్ పేరుతో రుణాలు, బీమా పాలసీలపై అధిక ఆదాయం ఎర వేసి వందలాది మందిని మోసం చేసిన ఓ ముఠాను పోలీసులు అరెస్ట్ చేయడంలో ఈ స్కాం బయటపడింది. ఈ ఆన్ లైన్ మోసానికి సూత్రధారులైన ఆశీష్,జితేంద్ర లు తొమ్మిది మంది మహిళలను కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ లుగా చేర్చుకొని వారి ద్వారా బీమా పాలసీలు,లోన్లు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడినట్లు తేలింది. నకిలీ ఆధార్ కార్డుల ద్వారా ఈ ముఠా సిమ్ కార్డును కొనుగోలు చేసి భారీ ఆన్ లైన్ మోసాలకు పాల్పడింది. కమిషన్ బేసిక్ పై ఈ మహిళలను



పనిచేయిస్తూ..అమయాకులను టార్గెట్ చేసేవారు. అంతేకాదు వీరు ఉపయోగించే బ్యాంకు ఖాతాలు కూడా వీరి పేరున ఉండవు.. కర్నాటకలోని అరవింద్ అనే వ్యక్తి ఖాతాను నెలకు రూ. 1000 చొప్పున అద్దెకు తీసుకున్నా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఖాతాలో స్కామ్ భాధితుల నుంచి డబ్బులు జమ చేసేవారు. ఆశిష్ , జితేంద్ర ఇద్దరూ నోయిడాలోని ఈ డబ్బును డ్రా చేసుకునే వారు.

ఏడాది కాలంగా జరుగుతున్న ఈ ఆన్ లైన్ స్కాం గుట్టు.. పోలీసుల రైడింగ్ దొరికిన బ్లాక్ డైరీద్వారా బయటపడింది. ఈ స్కాంలో సంపాదించిన కోట్లాది రూపాయల వివరాలు ఇందులో ఉన్నాయి. నోయిడాలోని సెక్టార్ 49 పోలీసులు, క్రైమ్ రెస్పాన్స్ టీమ్(సీఆర్టీ) కలిసి నిర్వహించిన ఆపరేషన్ లో ఈ భారీ స్కామ్ వెలుగుచూసింది.

2019లో ఎస్ బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో పనిచేసి బయటికి వచ్చిన ఆశీష్, జితేంద్ర ఆన్ లైన్ అక్రమాలకు పాల్పడటం మొదలు పెట్టారు. కేవలం రూ. 2500 చెల్లించి ఇండియా మార్ట్ నుంచి 1000 మంది వ్యక్తుల డేటాను కొనుగోలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు కాల్ చేసి బీమా అందిస్తామనే నెపంతో వారిని మోసం చేశారు.

అరెస్టయిన వారిలో కీలక నిందితులు ఆశీష్ కుమార్ అలియాస్ అమిత్, జితేంద్ర వర్మ అలియాస్ అభిషేక్ లుగా పోలీసులు గుర్తించారు. అరెస్టయి తొమ్మిది మంది మహిళల్లో నిషా అలియాస్ స్నేహ, రేజు అలియాస్ దివ్యవ, లవ్లీ యాదవ్ అలియాస్ శ్వేత, పూనమ్ అలియాస్ పూజ, ఆర్తికుమారి అలియాస్ అనన్య, కాజల్ కుమారి అలియాస్ స్ఫూర్తి, సరిత అలియాస్ సుమన్, బబితా పటేల్ అలియాస్ మహి, గరిమా చౌహాన్ అలియాస్ సోనియా గుర్తించారు.

కొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల ప్రకారం ఈ కేసులో ఎఫ్ ఐఆర్ నమోదు చేశారు. నిందితులను జ్యుడిషియల్ కస్టడీకి పంపారు.

## జగన్నాథ రథయాత్ర ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి...



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జరిగే జగన్నాథ రథయాత్ర ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి.ఎన్టీఆర్ స్టేడియం నుండి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు సాగే రథయాత్రను ఆదివారం ( జూలై 7, 2024 ) నాడు ప్రారంభించారు రేవంత్ రెడ్డి. జగన్నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం రథయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు పోలీసులు. రథయాత్ర జరిగే మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. జగన్నాథ రథయాత్రను నిర్వహించటంలో భాగస్వామ్యం కావడం ప్రభుత్వ బాధ్యత అని. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు కూడా మంచి అనుభూతిని కలిగిస్తుందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

## సూరారంలో డివైడర్ ను ఢీకొట్టిన బస్సు.. ప్రయాణికులకు గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. బహదూర్ పల్లి చౌరస్తా దగ్గర బస్సు డివైడర్ ను ఢీ కొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న వారిలో నలుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి.



జీడిమెట్లకు డిపోకు చెందిన బస్సు గండిమైసమ్మ నుంచి సికింద్రాబాద్ కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సు డివైడర్‌ను ఢీకొట్టిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

ఈ ప్రమాదంతో బహదూర్ పల్లి చౌరస్తా నుంచి సూరారం వరకు భారీగా వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు గాయాలైన వారిని ఆస్పత్రికి తరలించి ట్రాఫిక్ ను నియంత్రించారు.